

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం । 5 । ఏప్రిల్ । 2026




## సేవతోనే గొప్ప ఆత్మ సంతృప్తి

- దివ్యాంగులైన విద్యార్థులకు సహకారం అందించాలి
- మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

కరీంనగర్, అక్షిత బ్యూరో: మానవ సేవే మాధవసేవని, కానీ మానసికంగా, శారీరకంగా వైకల్యం కలిగిన విద్యార్థులకు సేవ చేస్తే మనిషికి గొప్ప ఆత్మ సంతృప్తి కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర మీడియా ప్రెస్ అకాడమీ మిగతా.. 2లో

# అక్రమ ఇసుక దందా

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపై ఇసుక మాఫియా దృష్టి
- అధిక ధరలతో ప్రజలపై భారం
- ఇందిరమ్మ ఇళ్ల పథకానికి తూట్లు పొడుస్తున్న ఇసుక మాఫియా
- కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం
- లబ్ధిదారులను అప్పులపాలు చేస్తున్న వైనం
- సన్నబియ్యం పొందుతూ ఇసుక మాత్రం బంగారం కంటే ఎక్కువ ధరకు కొనలేని దుస్థితి
- చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు

సత్తుపల్లి, అక్షిత న్యూస్:
సత్తుపల్లి పట్టణం, పరిసర గ్రామాల్లో అక్రమ ఇసుక ర్యాంపులు విస్తరిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. స్థానికంగా పలువురు రాజకీయ ప్రభావశీలురు సిండికేట్‌గా ఏర్పడి ఇసుక దందాను నిర్వహిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ట్రాక్టర్ ట్రక్కు ఇసుకను రూ.6,500 నుండి రూ.7,500 వరకు అధిక ధరలకు విక్రయిస్తూ భారీగా అక్రమ లాభాలు ఆర్జిస్తున్నట్లు సమాచారం. ప్రత్యేకంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులనే లక్ష్యంగా చేసుకుని ఈ అక్రమ



కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. పేదల సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం,పెరిగిన నిర్మాణ ఖర్చుల వల్ల సరిపోవడం లేదని లబ్ధిదారులు చెబుతున్నారు. ఇసుక ధరలు విపరీతంగా పెరగడంతో చాలా మంది అప్పులు చేసి ఇళ్ల నిర్మాణం కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇసుక మాఫియా నియంత్రణలో విఫలమవుతున్న అధికార యంత్రాంగంపై కూడా ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ర్యాంపుల వద్ద రాత్రివేళల్లో భారీగా ఇసుక తవ్వకాలు, రవాణా జరుగుతున్నప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇటీవల విజిలెన్స్ అధికారులు చేపట్టిన దాడులను స్థానిక ప్రజలు స్వాగతిస్తున్నారు. అయితే ఇలాంటి దాడులు ఒకేసారి కాకుండా నిరంతరంగా కొనసాగించాలని, అక్రమ దందాను పూర్తిగా అరికట్టాలని వారు కోరుతున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని, పేదలకు ఇసుకను సరసమైన ధరలకు అందుబాటులోకి తేవాలని సత్తుపల్లి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇకపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై కట్టడి విధిస్తేనే ప్రజలకు ఉపశమనం కలుగుతుందని స్థానికులు భావిస్తున్నారు.

### సన్నబియ్యం పొందుతూ ఇసుక మాత్రం బంగారం కంటే ఎక్కువ ధరకు కొనలేని దుస్థితి

ప్రజా పాలనలో పేద మధ్యతరగతి ప్రజలు సన్నబియ్యం పొందుతూ ఎలాగోలా కష్టపడి ఇందిరమ్మ ఇల్లు కట్టుకుందామని అనుకుంటే సన్నబియ్యం కంటే చవకగా దొరకవలసిన ఇసుకను బంగారం కంటే ఖరీదైనది గా మార్చారు అక్రమ ఇసుక మాఫియాగాళ్ళు. మిగతా.. 2లో



క్రీస్తు ప్రేమకు చిహ్నం

## రన్ ఫర్ జీసస్

- టీజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి, అక్షిత బ్యూరో:
యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో మిగతా.. 2లో

ఐక్యతకు ప్రతీక

## రన్ ఫర్ జీసస్

- ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:
మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ మిర్యాలగూడ పట్టణం, వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో శనివారం ఉదయం నిర్వహించారు. స్థానిక హనుమాన్ పేట్ ఫ్లై ఓవర్ నుండి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ జెండా ఊపి రన్ ను ప్రారంభించారు. మిగతా.. 2లో





## కాజీపేటను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలి

- మాజీ చీఫ్ విప్, హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

కాజిపేట్, అక్షిత ప్రతినిధి: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 9వ తారీఖున కాజీపేట రైల్వే జంక్షన్ డివిజన్ చేయాలని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు 80% ఉద్యోగాలు మిగతా.. 2లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# సేవతోనే గొప్ప ఆత్మ సంతృప్తి

మొదటి పేజీ తరువాయి..

చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీ మహాత్మా నగర్ లో స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేధో దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల 36వ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, ట్రస్టు సభ్యులతో కలిసి జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జన్యు లోపాలతో మేధోపరమైన వెనుకబాటుతనం కలిగిన బాల బాలికల కోసం స్వాతంత్ర్య సమరయోధులు ముందు చూపుతో పాఠశాల ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. కెవి నర్సింగరావు ఆధ్వర్యంలో ఈ పాఠశాల ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమర యోధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాఠశాలలో పిల్లల బాగోగులు, సంరక్షణ బాధ్యతలు చూస్తున్న టీచర్లు, ఆయాలు, సిబ్బందిని దేవుళ్ళుగా అభివర్ణించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల కేటాయించిందని, తనవంతుగా పాఠశాలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తానని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ పాఠశాలను తీసుకెళ్లి వారు సందర్శించేలా కృషి చేస్తానని వివరించారు. అక్కడి పాఠశాల విద్యార్థి విస్తరాకుల తయారీతో రోజుకు 500 సంపాదిస్తూ.. మూడు లక్షలు తన బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవడం అభినందనీయం అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ 1990లో ఈ పాఠశాల ప్రారంభమైతే తాను 1996లో ట్రస్ట్ సభ్యుడిగా జాయిన్ అయినట్లు వివరించారు. ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి రెండు ఎకరాల భూమి కేటాయించినట్లు గుర్తు చేశారు. దాతలు, సహకారంతో పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. 2004లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 25 లక్షలతో పాఠశాల భవనాలను నిర్మించినట్లు వెంకట్ రెడ్డి గుర్తు చేశారు. సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ ఐఏఎస్ చొరవ శ్రీనిధి సహకారంతో రూ.26 లక్షల బస్సును కేటాయించినట్లు వివరించారు. మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ , దాతలు పాఠశాల అభివృద్ధికి సహ కారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు వివరించారు. ఈ పాఠశాల అభివృద్ధి వెనుక అనేకమంది పాత్ర సహకారం ఉందన్నారు. నాప్కో సీఈఓ రాజు పాఠశాల అభివృద్ధికి ఏటా సహకారం అందిస్తున్నట్లు వివరించారు. ఎల్ వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అవసరమైన వారికి పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి పాఠశాలలో 18 ఏళ్లు దాటిన విద్యార్థుల నైపుణ్యాలు వెలికి తీసేందుకు కొవ్వొత్తులు, విస్తరాకులు, సరుపు తయారీ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక్కడి విద్యార్థుల స్థితిని బట్టి స్పీచ్ తెరపి ఫిజియోథెరపీ, పర్సనల్ స్కిల్స్, అకాడమిక్ స్కిల్స్, యోగ నేర్పిస్తున్నట్లు వివరించారు. 20 మందితో ప్రారంభమైన ఈ పాఠశాల లో ప్రస్తుతం 127 మంది ఉన్నారని తెలిపారు. 77 మంది వసతిగృహంలో ఉండగా 50 మంది డేస్కాలర్ విద్యార్థులు ఉన్నట్లు వివరించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిథులను నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పరిశ్రమల జిఎం సాల్మన్ రాజ్, ఆర్డీవో కే.మహేశ్వర్, చీఫ్ ఇంజనీర్ సుమతి దేవి, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సదానందం గౌడ్, ట్రస్టీ బి. వెంకటయ్య, పాఠశాల ప్రిన్సిపల్ సతీష్, ఐజేయు సెంట్రల్ ఈసీ మెంబర్ శేఖర్, సీనియర్ జర్నలిస్ట్ మధుసూదన్ రెడ్డి, ట్రస్టు సభ్యులు సత్యనారాయణ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక దందా

మొదటి పేజీ తరువాయి..

సిమెంటు,ఐరన్, ఇటుకలు సహజ సిద్ధంగా దొరకవు కానీ ఇసుక మాత్రం సహజ సిద్ధంగా దొరికే వనరు అలాంటి వనరుని పేద మధ్యతరగతి ప్రజలకు ఎక్కువ ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు కొందరు ఇసుక మాఫియా గాళ్ళు. లబ్దిదారులు మాత్రం తమ ఇళ్ళలో మహిళల పుస్తెలు తాకట్టు పెట్టి వడ్డీలు కట్టలేక అప్పులపాలౌతున్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఇసుక మాఫియా తూట్లు

ఇల్లు కట్టుకోవడం పేద మధ్యతరగతి ప్రజలకు భారంగా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు మేలు చేసి తద్వారా కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని వస్తున్న నేపథ్యంలో అక్రమ ఇసుక మాఫియా చేస్తున్న ఇసుక దందా వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. సహజ సిద్ధంగా ప్రకృతి లో దొరికే ఇసుక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత కీలకం మరియు అత్యవసరం కనుక ఇదే అదనుగా అక్రమ ఇసుక మాఫియా గాళ్ళు తమకున్న రాజకీయ పలుకుబడితో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులను మేనేజ్ చేసి పొరుగు రాష్ట్రాల నుంచి రాత్రిపూట ఇసుకను కొన్ని వేల టన్నుల కొద్దీ టిప్పర్ లు ట్రాక్టర్ లతో సత్తుపల్లి పట్టణం మరియు గ్రామాల్లో దిగుమతి చేసి నిల్వ చేయడం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటు న్నారు. అక్రమ ఇసుక మాఫియా చేస్తున్న అరాచకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యం నెరవేరడం ఏమో కానీ ఇసుక మాఫియా దోపిడీకి గురై అప్పులపాలౌతున్న పేద మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం తిరుగుబాటు చేయడం మాత్రం ఖాయం అనే చర్చ జరుగుతోంది.

### నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్న అధికారులు

ఎక్కడో ఉండే జిల్లా స్థాయి అధికారులు వచ్చి పట్టుకుంటే తప్ప స్థానికంగా ఉండే ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. నిరంతరం అక్రమార్కులపై నిఘా పెట్టి ప్రజలకు అందుబాటులో ఉండవలసిన సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు తమకేమీ సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అక్రమ ఇసుక మాఫియా ఇష్టం వచ్చినట్లు ఇసుక దందా జోరుగా చేసుకుంటూ ఉంటే సంబంధిత శాఖల అధికారులు మాత్రం చోద్యం చూస్తూ ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రజలకు చవకగా దొరికే ఇసుక ను కొంతమంది ఇసుక మాఫియా గాళ్ళు తమ ఇష్టానుసారంగా అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటుంటే చర్యలు తీసుకోక పోవడాన్ని ప్రజలు తీవ్రంగా పరిగణిస్తున్నారు.

### అంతరాష్ట్ర చెక్ పోస్టులు లేకపోవడం అక్రమార్కులకు వరం

సత్తుపల్లి, అశ్వారావుపేట, భద్రాచలం, వైరా నియోజకవర్గాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు కు దగ్గరగా ఉండడం, ఇటీవలి కాలంలో అంతరాష్ట్ర చెక్ పోస్టులు ఎత్తివేయడం ఇసుక మాఫియా, కలప,రేషన్ బియ్యం, గంజాయి, డ్రగ్స్ మాఫియా చేసే అక్రమార్కులకు వరంగా మారాయి అనే అభిప్రాయాలువ్యక్తమవుతున్నాయి. గతంలో అంతరాష్ట్ర చెక్ పోస్టుల్లో ఇరవై నాలుగు గంటలు నిరంతరాయంగా నిఘా ఉండేది, ప్రభుత్వం చెక్ పోస్టులు తొలగించి అక్రమ వ్యాపారాలు చేసుకునే వారికి రెడ్ కార్పెట్ పరిచినట్లు అయ్యిందని ఏ ట్రక్కులో ఏం సరుకు వస్తుందో అడిగే వారే లేకుండా పోయేసరికి ఇసుక,కలప, రేషన్ బియ్యం,గంజాయి, డ్రగ్స్ లాంటివి యథేచ్ఛగా రవాణా చేసుకుంటున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# కాజీపేటను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలి

మొదటి పేజీ తరువాయి..

కల్పించాలని రైల్వే జిఎంకు వినతిపత్రం అందించామని తెలిపారు. రైల్వే అధికారులు కూడా లికిత పూర్వకంగా వివరణ ఇచ్చారాని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ అలుపెరగని పోరాటం వలనే రైల్వే కోచ్ ఫ్యాక్టరీని సాధించు కున్నామని తెలియజేశారు. స్థానికులకు ఉద్యోగాలు రావాలని కెసిఆర్ ముందుచూపుతో ఉద్యమాన్ని ఉధృతం చేశారన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ డివిజన్ కాకుండా ఆంధ్ర అధికారులు జిఎంను తప్పుదోవ పట్టిస్తున్నారాని, ఇండియన్ రైల్వేకు గుండకాయ లాంటిది ఇక్కడ నుండే అధిక ఆదాయం వస్తుదని పేర్కొన్నారు. కాజీపేట రైల్వే డివిజన్ ప్రకటన రాకుంటే జిఎం కార్యాలయం ముందు, కాంగ్రెస్, బిజెపి ఎంపీల ఇండ్ల ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు 80% ఉద్యోగాలు కల్పించకపోతే, కాజీపేటలో డివిజన్‌గా ప్రకటన చేయకపోతే రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభాన్ని అడ్డుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యతకు ప్రతీక రన్ ఫర్ జీసస్

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, త్యాగనిరతి మనందరికీ ఆదర్శమన్నారు. ఆయన బోధనలు కేవలం ఒక మతానికి పరిమితం కావు అవి మానవజాతి అంతటికీ మార్గదర్శకాలన్నారు. సమాజంలో శాంతిని



నెలకొల్పడం, పేదలకు సహాయం చేయడం, పొరుగువారిని ప్రేమించడం అనేవి క్రీస్తు మార్గంలో ముఖ్యమైన అంశాలన్నారు. నిర్వహిస్తున్న రన్ ఫర్ జీసస్ కేవలం ఒక పరుగు మాత్రమే కాదు, ఇది ఐక్యతకు నిదర్శనమన్నారు.

యువత శారీరక దృఢత్వంతో పాటు ఆధ్యాత్మికంగా కూడా బలపడాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రైస్తవ మిషనరీలు విద్య, వైద్య రంగాల్లో సమాజానికి చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. నియోజకవర్గంలో అన్ని మతాల వారు సోదరభావంతో మెలగాలని, ప్రభుత్వం తరపున క్రైస్తవ సోదరులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇస్తున్నానన్నారు.



కార్యక్రమంలో స్థానిక మునిసిపల్ చైర్మన్ చిలుకూరు బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్లు కోడిరెక్క భవాని ఇంద్రకుమార్, ఎర్రమళ్ళ దినేష్ కుమార్, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ముండ్లగిరి కాంతయ్య, చిలుక విద్యాసాగర్, కోశాధికారి పెయ్యల స్వామిప్రసాద్, ఉపాధ్యక్షులు శ్రీరాముల సుకుమార్, పుట్టల ఎలీషా రోశయ్య, సంయుక్త కార్యదర్శి కాశిమల్ల లక్ చార్లెస్ బెంజిమన్, చెట్టుపల్లి హింద్రి మోసెస్, కార్యనిర్వాహక కార్యదర్శి కడియం ఇజ్రాయిల్, విక్టర్, పి.ఏడ్విన్, కె.మట్టపల్లి, కె. శౌరి, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# క్రీస్తు ప్రేమకు చిహ్నాం రన్ ఫర్ జీసస్




మొదటి పేజీ తరువాయి..

నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈస్టర్ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సంగారెడ్డి పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి మొదలుకుని పోతీ రెడ్డి పల్లి చౌరస్తా వరకు అక్కడి నుండి సిఎస్ఐ చర్చ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కీర్తనలు పాడుతూ, నృత్యాలు చేస్తూ క్రీస్తును స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ యేసు పునరుత్థానంను స్మరించుకుంటు, యేసు ప్రేమను ఈ సమాజానికి తెలుపడానికి రన్ ఫర్ జీసస్ దోహదపడుతుంది అని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జార్జ్, నాయకులు కూన సంతోష్ లతో పాటు యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం. నాయకులు, రూబీన్ రెడ్డి, ప్రవీణ్, సునీల్ నిర్మల్ కుమార్, మధు మోహన్, సునీల్ జై కుమార్,పాస్టర్ లు రెవరెండ్ జార్జ్ ఎబినైసర్, రెవరెండ్ మధు కుమార్, రెవరెండ్ జాన్ పీటర్, సత్యానంద్, సత్య పాల్ తదితరులు పాల్గొన్నారు.



## రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

**ప్రపంచ శాంతి,మానవాళి మనుగడ కోసం ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుంది.**

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** ప్రపంచ శాంతి, మానవాళి మనుగడ కోసం నిర్వహించిన "రన్ ఫర్ జీసస్" కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

వరంగల్ త్రీ నగరాల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ




కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యం, ఆధ్యాత్మికత కలగలిపిన ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ప్రజల్లో మంచి చైతన్యం తీసుకువస్తుందని అన్నారు. ఆరోగ్యం,భక్తి భావం కలిగిన రన్ ఫర్ జీసస్ నిర్వాహకులను ఎమ్మెల్యే నాయిని అభినందించరు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘ సభ్యులు, యువత పాల్గొన్నారు.

## వటవర్లపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**అచంపేట్,అక్షిత ప్రతినిధి:** అమ్రాబాద్ మండల పరిధిలోని వటవర్లపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో "స్వయం పరిపాలన దినోత్సవం "శనివారం విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.



జిల్లా కలెక్టర్‌గా మీనాక్షి, జిల్లా విద్యాధికారిగా. శివ మనోజ్ఞ, మండల విద్యాధికారిగా ఎస్ .భౌతన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సిహెచ్ .మాధురి, మిగతా 12 మంది విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా ఉండి పాఠాలను చాలా చక్కగా బోధించారు, చక్కగా బోధించిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. అంజిలాల్ ,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి . శ్రీలత, కుమారి .శ్రీవాణి అంగన్వాడి టీచర్ పార్వతమ్మ గార్లు బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగినది.

## ఘనంగా భద్రకాళి ఫార్మా, సర్జికల్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రారంభోత్సవం

**డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి**

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ములుగు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన భద్రకాళి ఫార్మా, సర్జికల్





డిస్ట్రిబ్యూటర్స్ షాప్ ను హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి ప్రారంభించరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. వైద్య రంగంలో సర్జికల్ పరికరాలు మరియు ఔషధాల పంపిణీకి ఈ సంస్థ ఒక ముఖ్యమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు.

# మంచు కొండల్లోనూ సిద్దిపేట అన్నదానం సేవలు

**- హరీశ్‌రావు ప్రశంసలు**

**ఏప్రిల్ 22 నుంచి కేదార్‌నాథ్ యాత్ర - 14న ఆహార వాహనం ప్రారంభం**

**ఆరోసారి కేదారేశ్వరుని సన్నిధిలో సిద్దిపేట అన్నప్రసాదం... యాత్ర కరపత్రం ఆవిష్కరణ**



**సిద్దిపేట, అక్షిత బ్యూరో:** మంచు కొండల్లోనూ భక్తులకు అన్నదానం అందిస్తూ సిద్దిపేట పేరు దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిలుస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. శనివారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేదార్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న యాత్ర కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అన్న భావనతో కేదార్‌నాథ్‌కు వచ్చే భక్తులకు అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని కొనియాడారు. ఎముకలు కొరికే చలిని కూడా లెక్క చేయకుండా మంచు కొండల్లో సేవలు అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సేవ నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది ఏప్రిల్ 22 నుంచి ప్రారంభమయ్యే కేదార్‌నాథ్ యాత్ర సందర్భంగా యాత్రికులకు అన్నప్రసాదం అందించేందుకు ఈ నెల 14న సాయంత్రం 4 గంటలకు స్థానిక శ్రీ శరబేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆహార పదార్థాల వాహనాన్ని ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇది కేదారేశ్వరుని సన్నిధిలో సిద్దిపేట అన్నదానం ఆరోసారి నిర్వహించబడుతోంది ఆనందం వేక్తం చేశారు.

## ప్రజా సమస్యలు తీర్చడానికే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సభలు

**సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్**

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



తుంగతుర్తి మండలం బాపన్ భాయ్ తండా గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఐదు దశల్లో అమలు కానుంది.

గ్రామ, వార్డు సబల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించడం, హామీల అమలు, సంక్షేమ పథకాలు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించడం ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం అని సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ బాపన్ భాయ్ తండ గ్రామంలో మాట్లాడినారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రత, గంజాయి డ్రగ్స్ నిర్మూలన, వడదెబ్బ తీవ్రత పై ప్రజలకు సాంస్కృతిక కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, సిరుపంగి రాధ, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆందోళనతో నిరుద్యోగి మృతి

**కాజీపేట్ ఎస్ఐ లవన్ కుమార్**

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ప్రశాంత్ నగర్‌కి చెందిన అభినవ్ (29) యువకుడు ఇంజినీరింగ్ చదివి గత నాలుగు సంవత్సరాలుగా నిరుద్యోగిగా ఇంట్లోనే ఉంటూ, ఉద్యోగం లేకపోవడం వల్ల కొంతకాలంగా మానసిక ఆందోళన (డిప్రెషన్)కు గురై, తన ఇంటిలో బెడ్‌షీట్‌తో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని అతని తండ్రి చెలుకపల్లి సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని కాజీపేట్ ఎస్ఐ లవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రోగులకు సరైన వైద్యం అందించడం అందరి బాధ్యత

**వరంగల్ ఎంజీఎం దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఎంజీఎం ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు.

ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించేందుకు వివిధ విభాగాలను స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి లోని పలు వార్డులు, అత్యవసర విభాగం, ఔట్‌పేషంట్ విభాగం తదితరాలను సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు సూచనలు ఇచ్చారు.

అనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండ కూడదని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, ఔషధాల లభ్యత, సిబ్బంది సమయపాలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

ఈ సందర్శనలో జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిబిసిడిఓ పుష్పలత ఆర్డీఓ సుమా, ఎంజీఎం, కేఎంసి సుపరింటెండెంట్స్ హరీష్ చంద్ర రెడ్డి, సంధ్య, ఫుడ్ సేఫ్టీ అధికారి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, ఆర్ఎంఓలు, అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించడంలో సర్కార్ విఫలం

## రాష్ట్ర ప్రభుత్వంపై ఎంపీ ఈటెల రాజేందర్ ఫైర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ నగరంలో బిజెపి ఆధ్వర్యం లో నిర్వహించిన మీడియా సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడుతోందని ఆయన ఆరోపించారు. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ పనితీరు "కొండ నాలికకు మందు వేస్తే ఉన్న నాలిక ఊడినట్టుంది" అన్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు.

చట్టసభపై ప్రజలకు విశ్వాసం తగ్గిపోయిందని పేర్కొన్న ఆయన, భూకామాంధులు ప్రభుత్వంతో కుమ్మక్కై దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో దోచుకున్న నిధులను ఇతర రాష్ట్రాలకు తరలించే ఆలోచనల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని



విమర్శించారు.

"హైడ్రా" పేరుతో వేల కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతోందని ఆరోపించిన ఈటెల రాజేందర్, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ మీడియా సమావేశంలో బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు డాక్టర్ ఖాళి ప్రసాద్ రావు బొడిగె శోభ సీతారాం నాయక్ జన్ను సుబ్రహ్మణ్యస్వామి మల్లారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిర్యాని పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నితికా పంత్

## అసాంఘిక కార్యకలాపాల పట్ల కఠినంగా వ్యవహరించాలి

## పోలీస్ అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచన

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** జిల్లా ఎస్పీ నితికా పంత్ శనివారం తిర్యాని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, నమోదు చేసిన



రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, స్టేషన్ హాజరు రిజిస్టర్, స్టేషన్ శుభ్రత తదితర విభాగాలను పరిశీలించారు.

ఎస్‌హెచ్‌ఓ వెంకటేష్‌కు, స్టేషన్ సిబ్బందికి, ఎస్పీ పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బందీ




ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో చట్టవ్యతిరేకచర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. మండల కేంద్రంలో, గ్రామాల్లో ప్రజలు వ్యాపారస్తులు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా కృషి చేయాలని అన్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడితో, ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.


మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, శాంతి భద్రతల విషయంలో రాత్రిపూట పర్యవేక్షణ, పెట్రోలింగ్‌ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు. ప్రజా భద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మన ఫ్రెష్ మిల్క్ డెయిరీ ఔట్‌లెట్ ప్రారంభం

## వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కనకదుర్గ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "మన ఫ్రెష్ మిల్క్"డెయిరీ ఔట్‌లెట్‌ను స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా



హాజరై ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా షాపు యజమానులను, నిర్వాహకులను ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభినందించారు.

ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ, స్థానికంగా నాణ్య మైన పాలు, పాలు ఉత్పత్తులు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఇలాంటి చిన్న వ్యాపారాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుస్తాయని పేర్కొన్నారు.



ప్రజలకు శుద్ధమైన, నాణ్యమైన ఆహార పదార్థాలు అందించడంలో ఇలాంటి డెయిరీ ఔట్‌లెట్ల పాత్ర కీలకమని, వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. స్థానిక యువత వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధి సాధించేందుకు ఇలాంటి ప్రయత్నాలు ప్రోత్సాహకరమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ వాసులు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# లింగ నిర్ధారణలు చేస్తే కఠిన చర్యలు

## వరంగల్ సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటివి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. దీని కోసం కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టంగా చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.

గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, తెలియజేయడం, లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి దారితీస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్తోనే పని చేయాలని, నిబంధనలను పూర్తిగా పాటించాలన్నారు. ఎక్కడైన లింగ నిర్ధారణ జరిగినట్టు గమనిస్తే పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100, ఎస్.బి 8712685257 కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ సమానత్వం కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

# చేతికొచ్చిన పంటను ట్రాక్టర్‌తో దున్ని నాశనం చేశారంటూ రైతు ఆవేదన

## సొంత పొలం వద్ద పురుగుల మందు డబ్బాతో రైతులు నిరసన

**కోదాడ అక్షిత ప్రతినిధి:**

పట్టణంలోనీ శ్రీరంగాపురశీ గ్రామానికి చెందిన రైతులు మల్లు వెంకట్ రెడ్డి, మల్లు సైదిరెడ్డి, మల్లు యేసు రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పురుగుల మందు డబ్బతో తమ సొంత భూమిలో ఆందోళనకు దిగారు. శ్రీరంగాపురం గ్రామ శివారులో తాము సాగు చేసుకుంటున్న మూడు ఎకరాల పొలంలో చేతికొచ్చిన పంటను అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్తో దున్ని నాశనం చేశారంటూ ఆరోపించారు.

ఈ ఘటన లో వెనుక బిక్షమా రెడ్డి ఉన్నాడని పేర్కొంటూ, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా కోతకొచ్చిన పంటను నాశనం చేశారని





బాధిత రైతులు వాపోయారు. పెట్టుబడులు పెట్టి శ్రమించి పండించిన పంటను మరో రెండు రోజుల్లో చేతికోచ్చే పోలాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు నిరసన వ్యక్తం చేశారు.



## విజయవంతంగా ముగిసిన
# రన్ పర్ జీసస్ కార్యక్రమం

**రన్ ఫర్ జీసస్ ర్యాలీ జెండా ఊపి ప్రారంభించిన ముస్సిపల్ ఛైర్మన్ రత్నమాల ఆనంద్ కుమార్..**

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇస్టర్ పండగ సందర్భంగా క్రైస్తవ సోదరులు నిర్వహించిన రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ కార్యక్రమాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ యేసుక్రీస్తు వారు ఎవరైనా నీకు అపకారం చేసిన వారిని క్షమించండి,సేవ , ప్రేమ ధయా గుణం కలిగి అందరితో కలిసి మెలిసి జీవించాలని అన్నారు.



క్రైస్తవుడు అంటే ప్రేమ జాలి దయ ఉన్న వ్యక్తులు. మనకోసం మన పాపాల కోసం ప్రభువైన ఏసుక్రీస్తు మరణించి తిరిగి లేచాడు. ప్రతి ఒక్కరం కలిసి సోదరభావంతో ముందుకు సాగాలి అని ప్రభువైన ఏసుక్రీస్తు దీవెనలు అందరిపై ఉండాలి అని ఈ సందర్భంగా చైర్మన్ రత్నమాల ఆనందకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమం ఇంత భారీ ఎత్తున చేయడం విశేష మైన జనం రావడం చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ పాల్గొనడం అది కూడా శాంతియుతంగా ర్యాలీ చేపట్టడం అభినందనీయకమని. ప్రధాన చౌరస్తా హైదరాబాద్ చౌరస్తా బస్టాండ్ పుర వీధుల గుండా శాంతియుతంగా ర్యాలీ నిర్వహించడం పట్టణ అభివృద్ధి కొరకు పట్టణ నాయకుల కొరకు దేశం కొరకు రాష్ట్రం కొరకు ప్రత్యేకంగా పాస్టర్స్ అందరు ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెకర్ రమాకాంత్ రెడ్డి ఎస్ఐ మాధవరెడ్డి పోలీస్ సిబ్బంది నియోజకవర్గంలోని పాస్టర్స్ రాజు, యేసయ,జయరాజ్,జాన్ రామస్వామి ,జోసెఫ్ , ఆనంద్ ,దేవ పుత్ర, మార్కు రాజు,ఇజ్రాయెల్, సంఘాల నాయకులు రాజు, నందు, శ్రీకాంత్, యోహన్,రాంచందర్, కృష్ణయ్య,గిరి సంఘస్తులు యువకులు మహిళలు చిన్నారులు సంఘ పెద్దలు తదితరులు పాల్గొని వన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉగాదిపురస్కార గ్రహీత
# మఠం బావనయ్యమృతి

**కొమురవెల్లి, అక్షిత న్యూస్:** శరభోపాసకులు వీరశైవ లింగాయత్ గురువు చేర్యాల పట్టణవాసి నడిపుడి మఠం భవానయ్యమృతి సందర్భంగా శనివారంవారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం సిద్దిపేట జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్,వారు మాట్లాడుతూ గురువునడిపుడి మఠం భావనయ్య స్వామి మరణం వీరశైవ అర్చక సమాజానికి మాత్రమే కాకుండా సమాజం మొత్తానికి తీరని లోటు అని అన్నారు.వారు దశాబ్దాల



పాటు భక్తిశ్రద్ధలతో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అందరికీ ఆదర్శ ప్రాయంగా నిలిచారని తెలిపారు. వారి వంటి మహనీయుడిని కోల్పోవడం చాలా బాధాకరమని, భావనయ్య స్వామిఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు.

# కొత్త నందికొండలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:** మిర్యాలగూడ నియోజకవర్గంలోని కొత్త నందికొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలం రోజురోజుకూ పెరుగుతోంది.శనివారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 20 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి.గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు కాటం మల్లికార్జున,మరియు మధు రాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు,తిప్పన విజయసింహ రెడ్డి సమక్షంలో కొత్తగా చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని తెలిపారు.తిరిగి అదే ప్రభుత్వం రావాలనే ఆకాంక్షతోనే ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.పార్టీలో చేరిన వారిలో రమావత్ రమేష్,రమావత్ సత్యం,రమావత్ మైగ్య, రమావత్ శివ,రమావత్ రవి,హనుమంతు,




రమావత్ నాగ,రమావత్ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్,మాజీ జెడ్పిటిసి అంగోతు హతిరాం నాయక్, దుండిగాల అంజయ్య,ముత్యాల తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమను పంచడమే యేసు తత్వం

**రన్ ఫర్ జీసస్‌లో ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** మానవాళికి ప్రేమ పంచడమే యేసుక్రీస్తు తత్వమని మానకొండూరు ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శనివారం కరీంనగర్లో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సాటి మనిషికి సాయం చేయడం, పేదలను కనికరించడమే ఏసుక్రీస్తు తత్వమన్నారు. కరుణామయుడైన యేసు క్రీస్తు ప్రేమను ప్రపంచ మానవాళికి పంచాలన్నదే రన్ ఫర్ జీసస్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. క్రైస్తవ్యం మతం కాదని, అది ఒక సన్మార్గమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీడీవో కుమారుని పెళ్లి ఎమ్మెల్యే హాజరు**

తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) నాగపూర్ మల్లోత్రా – సుమలత దంపతుల పుత్రుడు ఆశిష్ మెమో



వివాహానికి టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. హైదరాబాద్ లోని నిమ్మల కన్వెన్షన్ లో శనివారం జరిగిన ఈ వివాహ వేడుకకు డాక్టర్ కవ్వంపల్లి హాజరై నూతన వధూవరులను ఆశీస్సులు అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి ఏజేఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**వలిగొండ /అక్షిత న్యూస్:** ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టడం, కష్టాల్లో ఉన్నవాడికి చేదోడుగా నిలవడం మానవత్వానికి నిదర్శనమే ఏ జె ఆర్ ఫౌండేషన్ చేస్తున్న ఆర్థిక సహాయ సహకారాలు అందులో భాగంగానే వలిగొండ పట్టణానికి చెందిన దయ్యాల బాలరాజు కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. బాలరాజు పనిచేస్తేనే వారి కుటుంబం గడిచేది కానీ కుటుంబానికి పెద్ద దిక్కు మరణించడంతో వారి కుటుంబం ఇబ్బందుల పాలవుతున్నారు.



ఆర్థికంగా ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకున్న ఏజే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మృతుడు బాలరాజు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొడె కృష్ణ బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి బిఆర్ఎస్ నాయకులు పలుసం రాజు ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లకావత్ బిచ్చి మరణం ఫణిగిరి లక్ష్మణ్ తండాకు తీరని లోటు

**మృతురాలి కుటుంబానికి రూ.5,000/- ఆర్థిక సహాయం అందజేత**

**తల్లిని కోల్పోవడం జీవితంలో పెద్ద నష్టం**

**గ్రామ ఐక్యతే మన బలం బాధిత కుటుంబం ధైర్యంతో ఉండాలి**

**ఫణిగిరి గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి**

**నాగారం, అక్షిత న్యూస్ :** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన లక్ష్మణ్ తండాలో విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామానికి చెందిన లకావత్ రేఖ్య రంగయ్య తల్లి లకావత్ బిచ్చి కన్ను మూయడంతో గ్రామ ప్రజలందరూ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతురాలు తన సాదాసీదా జీవనశైలి, అందరితో కలిసి మెలిసి ఉండే స్వభావం వల్ల గ్రామంలో మంచి పేరు సంపాదించుకున్నారు. ఆమె మరణం గ్రామానికి తీరని లోటుగా నిలిచిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ





విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి లక్ష్మణ్ తండాకు చేరుకొని మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ ధైర్యం చెప్పి, తన వంతు సహాయంగా రూ.5,000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి మాట్లాడుతూ లకావత్ బిచ్చి మృతి నాకు వ్యక్తిగతంగా కూడా చాలా బాధ కలిగించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి, ఉపసర్పంచ్ వల్లాల భాను ప్రకాష్, దేవాలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంపాల రవి, బత్తుల కరుణాకర్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నెబోయిన మహేష్, వార్డ్ మెంబర్లు భాషమల్ల బాబురావు, బుషిగంపల లలిత, యాకయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY
ఆదివారం । 5 । ఏప్రిల్ । 2026






# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి

**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. తహసిల్దార్లు, సూపర్ వైజర్లు, బూత్ స్థాయి అధికారులకు శిక్షణ పూర్తి చేయాలని, బూత్ స్థాయి అధికారుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, వారికి గుర్తింపు కార్డులు అందజేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల నుండి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం జాబితా తీసుకోవాలని, రాజకీయ పార్టీలకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రాముఖ్యతను తెలియజేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు ప్రక్రియ నిర్వహణలో సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 678 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక బూత్ స్థాయి అధికారిని నియమించడం జరిగిందని, బూత్ స్థాయి అధికారులకు, సూపర్ వైజర్లకు ఇప్పటికే శిక్షణ ఇవ్వడం జరిగిందని, వారికి గుర్తింపు కార్డులు అందజేశామని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్ల జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుండి తీసుకుంటున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించడం జరిగిందని, ఫారం 6, 7, 8 దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలో చేపట్టే ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశం

### ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఎస్సై కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతులు..

### గ్రామీణ నిరుద్యోగ యువతకు అండగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కడ్తల్ మండలం కర్కల్ పహాడ్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఎస్సై మరియు కానిస్టేబుల్ శిక్షణ తరగతుల (మొదటి)కేంద్రాన్ని పరిశీలించారు..

చుట్టూ పరిసర ప్రాంతాల యువతకు అందుబాటులో ఉండేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు..ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.గ్రామాల వారీగా ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ,ఆర్థికంగా వెనుకబడిన యువతకు తోడ్పాటును అందించేందుకై ప్రయత్నిస్తున్నామని,ప్రస్తుతం పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే సరైన మార్గదర్శకత్వం,నాణ్యమైన శిక్షణ అవసరం,కానీ గ్రామీణ ప్రాంతాల్లోని చాలామంది యువతకు ఈ అవకాశాలు అందుబాటులో ఉండవు,ఈ లోటును దృష్టిలో పెట్టుకుని ఈ ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలనుకుంటున్నాము అని, ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు ప్రామాణిక పాఠ్యాంశాలతో పాటు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ అందిస్తామని, అంతేకాకుండా, విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక పరీక్షలు,మాక్ టెస్టులు నిర్వహిస్తూ పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తామని పేర్కొంటూ,గ్రామీణ యువతలో అపారమైన ప్రతిభ ఉండి, వారికి సరైన శిక్షణ ప్రమాణాలు లేకపోవడం వల్ల వెనుక బడుతున్నారని, ఈ కోచింగ్ గ్రామీణ ప్రాంత



నిరుద్యోగ యువత కలలను నిజం చేసే దిశగా మా చిన్న ప్రయత్నం అని తెలిపుతూ, ప్రతి మండలంలో కొన్ని గ్రామాలకు కలిపి ఒక శిక్షణ కేంద్రం ఉండేలా ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పట్ల గ్రామీణ యువతలో మంచి స్పందన వ్యక్తమవుతోంది,ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందించడం వల్ల తమ లక్ష్యాలను సాధించడానికి ఇది గొప్ప వేదికగా మారిందని యువత హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు ప్రశంసిస్తూ యువత భవిష్యత్తుకు గురించి ఆలోచిస్తూ గొప్ప కార్యక్రమాన్ని చేపడుతున్న సుంకిరెడ్డి కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.కర్కల్ పహాడ్ సర్పంచ్ బనావత్ తేజీరాం, గోవింద పల్లి తండా సర్పంచ్ జాను రమేష్,స్థానిక నాయకులు అయోధ్య,జలీల్, రమేష్,రాజ్ కుమార్,కృష్ణ,మధు,సంతోష్, మల్లేష్,లచ్చినారి,గోవిందాయ పల్లి తండా వార్డు సభ్యులు భాస్కర్,బుజ్జి హనుమ,సికిందర్,జ్యోతి సంతోష్,మరియు స్థానికులుశంకర్,దశరథ్, సురేందర్,మల్లేష్, కృష్ణ,జైపాల్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి శ్రేణుల పండిట్ దిన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు

**కొమురవెల్లి, అక్షిత న్యూస్:** శనివారంకొమురవెల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కొమురవెల్లి మండల అధ్యక్షురాలు బుర్గోజు స్వరూప ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు రెండు రోజుల పాటు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ పాల్గొన్నారు. రాష్ట్ర మరియు జిల్లా పదాధికారులు పాల్గొనిపలు అంశాలపై మార్గదర్శనం చేశారు. అదేవిధంగా ప్రజా సమస్యలపై పోరాడాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శశిధర్ రెడ్డి, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు దండ్యాల లక్ష్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమా రాణి,జిల్లా సీనియర్ నాయకులు బల్లశ్రీనివాస్, బుర్గోజు



నాగరాజు,నారాయణ, కోయడ మల్లేశం మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, పుట్ట కనకయ్య, మండల ఉపాధ్యక్షులు మద్దికుంట కరుణాకర్, ఈగ కనకయ్య, కోశాధికారి సంపత్ రెడ్డి, కొంతం రాజు, బాలమణి, మల్లికార్జున్, పాండు, టౌన్ బూత్ అధ్యక్షులు బిక్షపతి చారి, శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు రమణరెడ్డి కిష్టంపేట ఉప సర్పంచ్ పేర్ల శ్రీలత,వెంకటేష్,వార్డ్ మెంబర్స్ రవికుమార్,అనిల్, మండల సీనియర్ నాయకులు అనిల్, హరీష్, రాజు, బీజేవైఎం అధ్యక్షులు నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు







# విశ్వశాంతిలో హిడెన్ టాలెంట్ షో

### విద్యార్థుల సృజనాత్మకతకు, ప్రతిభకు వేదిక

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** విద్యార్థులలో దాగిన ప్రతిభను వెలికి తీయడానికి విశ్వశాంతి విద్యాలయంలో శనివారం "హిడెన్ టాలెంట్ షో" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలోపాఠశాల విద్యార్థులు ఎంతోఉత్సాహంగా పాల్గొని తమలో దాగిన ప్రతిభను ప్రదర్శించారు. ఈ టాలెంట్ షోలో జానపద నృత్యం, ట్రెడిషనల్ ఫ్యాషన్ షో, గానం, నాటకం, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ కన్వర్జేషన్, నీతి కథలు, మిమిక్రీ , పన్నీ పోయెమ్, పేరడీ, భగవద్గీత శ్లోకాలు తదితర విభాగాలలో విద్యార్థులు తమ నైపుణ్యాలను అద్భుతంగాప్రదర్శించారు. కొంతమంది విద్యార్థులు ఇప్పటివరకు బయటపడని తమ అంతర్గత ప్రతిభను ఈ వేదికపై ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

ప్రతిభను గుర్తించేందుకు..

విశ్వశాంతిప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ....

ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సృజనాత్మకతను అభివృద్ధి చేయడం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్, క్రియేటివిటీ, టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు ."ప్రతి విద్యార్థిలో ఒక ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుంది. సరైన అవకాశాలు కల్పిస్తేవారుఅద్భుతాలుచేయగలరు. ఈ హిడెన్ టాలెంట్ షో ద్వారా విద్యార్థులు తమ సామర్థ్యాన్ని గుర్తించుకుని భవిష్యత్తులో మరింత ఎదగాలనిఆశిస్తున్నాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు . విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ హిడెన్ టాలెంట్ షో ఒక కొత్త దిశను చూపిన స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిలిచింది.

# అమ్మ ప్రేమకు నోచుకోని పసికందు.. స్నేహితురాలి బిడ్డల కోసం కదిలిన నేస్తాలు

**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** నెక్కొండ మండల కేంద్రంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. నెక్కొండకు చెందిన ఈదునూరి స్పందన (2008-09 పదవ తరగతి బ్యాచ్) తన రెండో సంతానమైన కుమారుడు జన్మించిన 15 రోజులకే అనారోగ్యంతో మృతి చెందడం ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచింది. కళ్లు తెరవని పసికందు అమ్మకు దూరమవ్వడం, తల్లి కోసం తపిస్తున్న పెద్ద కుమార్తె దన్విత దీనస్థితి స్థానికులను కన్నీరు పెట్టించింది. ఈ నేపథ్యంలో స్పందనతో



కలిసి చదువుకున్న పదవ తరగతి స్నేహితులు మానవత్వంతో స్పందించారు. తల్లిని కోల్పోయిన ఆ బిడ్డల భవిష్యత్తుకు అండగా నిలవాలని నిర్ణయించుకున్న స్నేహితులంతా కలిసి ఆర్థిక సాయం సేకరించారు. మృతురాలి పెద్ద కుమార్తె దన్విత పేరుతో రూ. 30,000 నగదును శనివారం నెక్కొండ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఇందుకు సంబంధించిన బాండ్ పత్రాలను స్పందన తల్లి ఇందిరమ్మకు అందజేసి ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. చనిపోయిన స్నేహితురాలిపై ఉన్న ప్రేమను చాటుకుంటూ ఆమె పిల్లల కోసం నేస్తాలు తీసుకున్న ఈ చొరవను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డెక్క సాయికుమార్, రామరాపు రాము, ఎండీ సలీమ్, బరిగేలా మహేష్, కనకం రాజేష్, బి. శ్వేత, ఎం. ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.



## 5ఏండ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టిక ఆహారం తినిపించాలి

**కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ నాజియా మక్బూల్...**

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** 5ఏండ్ల లోపు చిన్నారులకు అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా తినిపించాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ సూచించారు. శనివారం 18వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని మున్సిపల్ కౌన్సిలర్ నాజియా మక్బూల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారుల తల్లిదండ్రులకు గుడ్లు,పాలు, పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్ నాజియా మక్బూల్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బాలింతలు,గర్భిణీ స్త్రీలు,చిన్నారులు తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్,ఏఎన్ఎం, ఆశావర్కర్‌లతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్థానికులకు పార్క్ సదుపాయాలు అందుబాటులోకి తెస్తాం..

**అర్బన్ పార్క్‌ను పరిశీలించి పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు**

**పార్క్ నిర్వహణకు ఇద్దరు కామాటిలు కేటాయించాలని అధికారులకు ఆదేశం**

**చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు**

**కోదాడ, అక్షిత ప్రతినిధి:** పట్టణంలోని అర్బన్ పార్కు ఆలన పాలన పనులను చేపట్టి అధికారులపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం కోదాడ మున్సిపల్ పరిధిలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో గల అర్బన్ పార్కు ను ఆమె పరిశీలించారు. పార్కులో యుద్ధ ప్రాతిపదికన



పారిశుద్ధ్య పనులకు ఆదేశించి పనులు పర్యవేక్షించి మాట్లాడారు. పార్క్ నిర్వహణ కు ఇద్దరు కామాటిలు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. గతం లో లక్షల రూపాయలు వ్యయం చేసి ఏర్పాటు చేసిన పార్క్ ఈ దుస్థితి కి చేరడం పై స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు. కాగా



స్పందించిన చైర్మన్ పార్క్‌లో అన్ని సదుపాయాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామనీ ఆదేశించారు. స్థానిక వార్డు ఆఫీసర్ వార్డు పార్క్ పర్య వేక్షణ చేయాలన్నారు. మునిసిపల్ బడ్జెట్ కేటాయించి పిల్లలు ఆటలు ఆడే పరి కరాలు, ఆహ్లాద కర వాతావరణం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ రామినేని ఉదయశ్రీ ప్రసాద్, మున్సిపల్ డిఈ సాయి లక్ష్మి, నాయకులు ఖాజా ఉన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

**నూతన ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్**

**నంగునూరు,అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజుగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని నంగునూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఇకపై అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులకు సరైన ధరలు, సకాలంలో కొనుగోలు, మార్కెట్ సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ



ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

రైతు బతుకుదెరువు మాత్రమే కాదు, అతని ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోంది. పంటల కొనుగోలు సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్ కమిటీలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని వివరించారు. రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు గోదాములు, తూకం యంత్రాలు, రవాణా సౌకర్యాలు అన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అలాగే పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను, ఉత్సాహవంతులైన యువతను ప్రోత్సహించడం, వారికి నామినేటెడ్ పదవులు, పార్టీ బాధ్యతలలో సముచిత ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమైన విధానమనీ, ఈ మార్పుల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు.

# కల్లూరులో ఘనంగా “రన్ ఫర్ జీసస్” ర్యాలీ

**ప్రేమ, క్షమాపణల సందేశంతో మార్మోగిన పట్టణం**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** కల్లూరు పట్టణంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ కార్యక్రమం ఎఐసిసి మండల కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు ప్రేమ,శాంతి, క్షమాపణల సందేశాన్ని ప్రజల్లో విస్తరించాలనే ఉద్దేశంతో ఈ ర్యాలీ నిర్వహించబడింది. జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు రెవరెండ్ నిర్మల్ కుమార్ ప్రార్థనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఎన్‌ఎస్పి క్రాస్ రోడ్డు నుండి నూతన బస్టాండ్ వరకు భారీర్యాలీనిర్వహించగా,విశ్వాసులు పెద్దసంఖ్యలో పాల్గొని పట్టణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. ముఖ్య అతిథుల చేత రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏనోష్ కుమార్, ఆర్‌సీఎం చర్చ్ ఫాదర్ రెవరెండ్ సురేష్, సిఎస్ఐ చర్చ్ పాస్టర్ రెవరెండ్ భాస్కరరావు హాజరై రిబ్బన్ కట్ చేసి ర్యాలీని ప్రారంభించారు. వారు ర్యాలీలో పాల్గొని ప్రజలను ఉత్సాహపరిచారు. యేసు సందేశం ప్రపంచానికి మార్గదర్శకం అని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు యేసుక్రీస్తు ప్రభువు నరవతారిగా లోకానికి వచ్చాకే ప్రేమ, క్షమాపణల అసలైన అర్థం మానవాళికి తెలిసిందని తెలిపారు. యేసుప్రభువుబోధనలు ప్రపంచానికిశాంతి,సమాధానాన్నిఅందించాయని పేర్కొన్నారు. ఆయన జననం, సిలువపై మరణం, పునరుత్థానం ద్వారా మానవాళికి నిత్య రక్షణ, నిత్యజీవం, నిత్య రాజ్యాన్ని సిద్ధం చేశారని వివరించారు. యేసు క్రీస్తు పాపభారాన్ని తొలగించేందుకు లోకరక్షకుడిగా ఈలోకానికి వచ్చాడని, మానవాళికి సమాధానం చూపిం చేందుకు సమాధానకర్తగా జన్మించాడని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడిస్తే సమాజంలో శాంతి, సౌభాగ్యం నెలకొంటుందని పేర్కొన్నారు.



గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పర్వదినాల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేశ క్షేమం, శాంతి, భద్రత, సౌభాగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమం కల్లూరులో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ ఏసుక్రీస్తు సందేశాన్ని ప్రజలలో విస్తరించిన ఒక విశేష కార్యక్రమంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షులు రెవరెండ్ ఎబినేజర్, నియోజకవర్గ అధ్యక్షులు పీడీ దాసు, కన్వీనర్ కెనడి రాజు, గౌరవ సలహాదారులు బ్రదర్ టి.సంజీవరావు, ఎఐసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాళ్ల దయాకర్, వైస్ ప్రెసిడెంట్ జాన్ పరంజ్యోతి, సుందర్ రాజు, ప్రధాన కార్యదర్శి రాయల తిమోతి, కోశాధికారి గౌడిపేరు జీవన్ కుమార్, మండల నాయకులు మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆదూరి రాజశేఖర్, ప్రచార కార్యదర్శి థామస్, బాల సుందరం, షాలెందాసన్న,సత్తుపల్లి మండల అధ్యక్షులు రవి, తల్లాడ, వైరా మండలాల అధ్యక్షులు మరియు ఇతర నాయకులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

# ఆదర్శ వివాహాలను యువత ప్రోత్సహించాలి

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నేటి యువత ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,న్యాలపట్ల రాజు, కౌన్సిల్




సభ్యులు పైడిపల్లి రాజులు కోరారు. ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సమితి సహకారంతో నేడు పద్మ నగర్ లోని ఇందిరాభవన్ లొ జరిగిన కామ్రేడ్.విజేత – ప్రీతమ్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిశుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కొయ్యడ సృజన్ కుమార్, న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజులు మాట్లాడుతూ సమాజంలో కంప్యూటర్ యుగం నడుస్తున్న వేళ ఆడంబరాలకు పోకుండా ఉద్యమంలో జరిగిన పోరాటాలలో వారు ఒక్కటై ఒకరిని ఒకరు అర్థం చేసుకుని ఆదర్శ వివాహం చేసుకొని ఎంతోమందికి స్ఫూర్తి దాయకమయ్యారని వారు తెలిపారు. ఇలాంటి ఆదర్శ వివాహాలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించి అనవసరపు పెండ్లిల ఖర్చులను తగ్గించాలని రానున్న కాలంలో ఆదర్శ వివాహాలను ప్రోత్సహించి భవిష్యత్ తరాలకు వీరు బాటలు వేశారని తెలిపారు. ఇలాంటి వివాహాలు జరగడం సంతోషించదగ్గ విషయమని యువత దీనిపై ఆలోచనలు చేయాలని వారు పేర్కొన్నారు.





# లబ్ధిదారులకు వివిధ పథకాల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు యస్సీ -25,యస్టీ-10 , బీసీ- 9, ఎస్ ఎం-4, ఇబిసి- 8, సత్తుపల్లి పట్టణం -19 చెక్కులు, రూరల్ -37 చెక్కులు మొత్తం- 56 మంది లబ్ధిదారులకు 56,06,496 రూపాయలు నగదు చెక్కులు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో అందించారు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.సత్తుపల్లి మండలానికి చెందిన సియంఆర్ ఎఫ్ చెక్కులు సత్తుపల్లి మండలం(గ్రామీణం) -36 మంది లబ్ధిదారులు 11,72,500 రూపాయలు చెక్కులు మరియు సత్తుపల్లి పట్టణం -29 మంది లబ్ధిదారులు 8,71,500 రూపా యలు మొత్తం- 20,44,00 రూపాయలు విలువ గల చెక్కులు లబ్ధిదారులకు అందించారు.ఈ కార్యక్రమం లో యంఆర్ ఓ, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహాన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు,సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం లోని గ్రామాల సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, దొడ్డాశ్రీనుమరియు గ్రామాల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన కాంగ్రెస్ మహిళా నాయకురాలు పబ్బా గీత

**కోదాడ, అక్షిత ప్రతినిధి:**

స్థానిక 26 వార్డులో మహిళా కాంగ్రెస్ నాయకురాలు పబ్బ గీత దేవి ఇందిరమ్మ చీరల పంపిణీ చేసి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అదేవిధంగా మండుటెండలలో రేషన్ తీసుకునే ఆడపడుచులు ఇబ్బంది పడకుండా ముందస్తుగా మూడు నెలల రేషన్ ఈ నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబడినది కావున ప్రతి ఒక్కరు మరిచిపోకుండా రేషన్ తీసుకోవాలని తెలిపారు . వార్డు మహిళలు తమ వెంట ఆధార్ కార్డు రేషన్ కార్డు తీసుకుని వచ్చి ఈ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.

# కుమార్తె జ్ఞాపకార్థం విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

## దాతృత్వం చాటుకున్న స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందించే ప్రోత్సాహం ఎంతో విలువైనదని ప్రభుత్వ మోడల్ ప్రాథమిక పాఠశాల (బొందబడి) ప్రధానోపాధ్యాయుడు ఎన్. సదాశివుడు పేర్కొన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ తన పెద్ద కుమార్తె కీ.శే. గిరగాని వాసవి 46వ పుట్టినరోజు సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం ఈ వితరణ చేశారు. విద్యార్థులకు ఉపయోగపడే ఎక్కాల (టేబుల్స్), జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ.. పేద విద్యార్థుల చదువుకు తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. కుమార్తె స్మారకార్థం ప్రభుత్వ పాఠశాల పిల్లలకు తోడ్పాటునందించడం సంతృప్తిని ఇస్తుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, ప్రతిభ సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి, ఉపాధ్యా యులు ఎం. శ్రీకళ, ఎస్. మురళి, హసీనా, సరిత, శ్రీదేవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తక్కువ ఫీజుతోకార్పొరేట్ విద్య అందించాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు

**కోదాడ, అక్షిత ప్రతినిధి:** నగరాలకు దీటుగా విద్యా ప్రమాణాలతో కోదాడలో హైదరాబాద్ ప్రైడ్ పబ్లిక్ గర్ల్స్ స్కూల్, కాలేజ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ అన్నారు. శనివారం పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన పాఠశాల ప్రథమ వార్షికోత్సవానికి వారు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ వి విద్యా సంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వర రావు గత మూడు దశాబ్దాలకు పైగా నైతిక విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి ఎంతోమంది గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చారని అన్నారు. వారి బాటలోనే ముత్తినేని పృథ్వీ రమణరావు సామాజిక దృక్పథంతో ఈ విద్యాసంస్థను స్థాపించి, గ్రామీణ విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందుబాటులోకి తెచ్చారని కొనియాడారు. విశ్రాంత అధ్యాపకులు శ్రీరామ కవచం






వెంకటేశ్వర్లు, భరత రావు లు మాట్లాడుతూ కేవలం చదువే కాకుండా నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థుల్లో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని దాని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, హైదరాబాద్ ప్రైడ్ పబ్లిక్ గర్ల్స్ స్కూల్, కాలేజ్ చైర్మన్ ముత్తినేని పృథ్వీ రమణరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి రెడ్డి, కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ వెంకట్ నారాయణ, వైస్ ప్రిన్సిపల్ కన్నేబోయిన కన్నయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల, అక్షిత న్యూస్:**

నేడు మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన.ఆరోగ్య లక్ష్మి నూతన కమిటీని ఏర్పాటు. చేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. బాలింతలు గర్భిణీలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రభుత్వం అందించే బలవర్ధక ఆహారం మరియు పౌష్టికాహారాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అంగన్వాడి సెంటర్లకు కావలసిన ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయడమే కాకుండా గర్భిణీలకు బాలింతలకు. మంచి పౌష్టికాహారాన్ని అందిస్తుందని అలాగే చిన్న పిల్లలకు గుడ్లు బాలామృతం తదితర ఆహారాన్ని అందిస్తూ. పిల్లలకు చిన్నతనం నుంచే. మంచి ఆరోగ్యాన్ని అందించేందుకు కృషి చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఅలాగే గ్రామంలో ఉన్న. ప్రైమరీ హై స్కూల్.ను. బలోపేతం చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు దుస్తులను. రెండు జతల బూట్లను ఉచితంగా అందించడంతోపాటు అల్పాహారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తుందని కావున నర్సరీ నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థులను ఇతర ప్రైవేటు పాఠశాలకుపంపి వేల రూపాయల ఫీజులను కట్టి ఆర్థికంగా నష్టపోకుండా ఇలా ప్రభుత్వ పాఠశాలలకు పంపి ఉన్నతమైన. విద్యను అందించేందుకు కృషి చేయాలని అలాగేగ్రామస్తులు అనారోగ్య సమస్యలు వస్తే ప్రైవేటు హాస్పటల్ కి వెళ్లకుండా ప్రభుత్వ హాస్పిటల్ కువెళ్లి ఉచిత వైద్యం మరియు అవసరమైన మందులను పొందాలని నేడు ప్రైవేటు కార్పోరేట్



హాస్పిటల్‌కి దీటుగా ప్రభుత్వ హాస్పిటల్లో మంచి సదుపాయాలు ఉన్నాయని నాడు నేను రాను బిడ్డ. సర్కారు దవాఖానకు. అన్నారు నేడు మేము పోము బిడ్డ ప్రైవేట్ దవాఖానకు అనే పరిస్థితి ఉందని ప్రతి ఒక్కరు ప్రైవేటు వైపు వెళ్లకుండా ప్రభుత్వం ఉచితంగా అందించే నాణ్యమైన విద్య వైద్యమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు అంగన్వాడి కార్యకర్త ఉమా ఏఎన్ఎం రమణ ఆశా కార్యకర్త అంగన్వాడి ఆయాగ్రామానికి చెందిన బాలింతలు గర్భిణీలు మహిళలు పాల్గొన్నారు.